బుధవారం 20.07.2016 Event of Medico Abroad, Hyderabad, India జనస్పందన

# ఉత్తమమైన వైద్య విద్యకు బెలారూస్ స్వాగతం పలుకుతోంది

## మరైన పియుత్రెంక వెల్లడి

కాకినాడ రూరల్, జులై 19 (జనస్పందన విలేకరి) డాక్టర్ కావాలనే కలలుగనే ఎంతోమంది విద్యార్థినీ విద్యార్థులకు తమ దేశంలో ఉత్తమమైన వైద్య విద్యకు అవకాశాలు మెండుగా ఉన్నాయని బెలారూస్ దేశానికి చెందినగొమెల్‌స్టేట్ మెడికల్ యూనివర్సిటీ అడ్మిషన్ ఆఫీసర్ మరైనా పియుత్రెంక వెల్లడించారు. స్థానిక మెయిన్‌రోడ్డులో ఉన్న కస్తుభా హెూటల్‌లో మంగళవారం ఉదయం జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఏ రాష్ట్రంలోనూ, దేశంలోనూ ఎంతోమంది సైన్స్ విద్యార్థినీ విద్యార్థులు మెడికల్ చదవాలనే కోరికను సరియైనా సీట్లు సర్దుబాటు కాకపోవడంతో దేశ విదేశాలలోచదువుకోవడానికిఆసక్తి చూపుతున్నారన్నారు. వారి జీవితాశయాలకు అండగా పూర్తి భద్రతా, ఉత్తమ ప్రమాణాల వైద్యవిద్య, సౌకర్యాలు, అందుబాటులో ఖర్చుతో కూడిన విద్యను యూరప్‌లోని బెలారూస్ దేశంలోగల తమ యూనివర్సిటీ అందిస్తోందన్నారు. ఈ సందర్భంగా ఈ యూనివర్సిటీ యొక్క బ్రాంచిఅయిన మెడికో అబ్రాడ్ సంస్థ (హైదరాబాద్) అడ్మినిస్ట్రేటివ్‌మేనేజర్ బి.రాజారాం మాట్లాడుతూ గత 14 సంవత్సరాల నుండి సుమారు 2వేలమందిపైగా విద్యార్థులను ఈ యూనివర్సిటీ ద్వారా డాక్టర్లుగా తీర్చిదిద్దామన్నారు. అక్కడ డాక్టర్లుగా విద్యను అభ్యసించి ఇండియాకు వచ్చిన విద్యార్థులు ఇక్కడ ఎంసిఐ స్క్రీనింగ్ టెస్టు పూర్తిచేసుకుని ప్రభుత్వ కార్పోరేట్ ఆసుపత్రిలలో ఉద్యోగాలు చేస్తున్నారని తెలిపారు. మెడికో అబ్రాడ్ డైరెక్టర్ మహమ్మద్ అబ్దుల్ సయ్యద్ మాట్లాడుతూ ఐ.ఎస్.ఓ. 9001-2015 సర్టిఫికెట్ పొందిన ప్రప్రధమ సంస్థ తమదేనని, ప్రతీ మధ్యతరగతి కుటుంబంలో ఒక డాక్టర్ కావాలనేలక్ష్యంతో విదేశీ వైద్య విద్యకు తమ ద్వారా వందలాదిమంది విద్యార్థులను ప్రోత్సహిస్తున్న ఘనత తమదేనని వివరించారు.